

భూభారతి రీ సర్వేపై రైతులకు అవగాహన గ్రామసభ

వట్‌పల్లి, నవంబర్ 19 ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిధిలోని బుద్దాయిపల్లి గ్రామంలో భూభారతి రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామసభ నిర్వహించారు.

వివరాలు 2లో

సంగారెడ్డి మెదక్

శుక్రవారం 20 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:09

ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..
దేశ చరిత్రలో చెరగని ముద్ర

- భారత తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించి..

దేశ సమగ్రత, అభివృద్ధి కోసం విశేష సేవలు అందించిన ఇందిరమ్మ





కల్హేర్ . 19.నవంబర్. ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం:

భారతదేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకురాలు, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ. ధైర్యసాహసాలకు, దృఢమైన నిర్ణయాలకు మారుపేరుగా నిలిచిన ఆమెను ప్రపంచం 'ఉక్కు మహిళ'గా (ఐరన్ లేడీ) గుర్తించింది. దేశ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, భారతదేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, రక్షణ రంగం, వ్యవసాయం, అంతర్జాతీయ సంబంధాల బలోపేతానికి విశేష కృషి చేశారు.

జననం.. కుటుంబ నేపథ్యం

శ్రీమతి ఇందిరాగాంధీ 1917 నవంబర్ 19న అలహాబాద్‌లో జన్మించారు. ఆమె తండ్రి భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తల్లి కమలా నెహ్రూ.

వివరాలు 2లో

"చలో సిద్దిపేట్" సీఎం బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

స్థానిక మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేటలో జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ" చలో సిద్దిపేట్ " కుమెదక్ పట్టణం నుండి భారీ సంఖ్యలో తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై నమ్మకం కలిగి వివిధ పథకాలకు ఆకర్షితులై ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయడానికి పట్టణం నుండి 20 బస్సులు మరియు 40 కారులో తరలి వెళ్లడం జరిగింది.



వివరాలు 2లో

టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక కృషి
- కలెక్టర్ ప్రతిమ సింగ్

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ టూరిజం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు.గురువారం హైదరాబాద్ నుండి టూరిజం కార్పొరేషన్ మెంబర్స్ శ్రియా రెడ్డి, యాదగిరిలు మెదక్ పర్యాటక ప్రాంతాలను సందర్శించి తదుపరి మెదక్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తో నేరుగా సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెదక్ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై డిపిఆర్ రూపొందించిన తీరుతెన్నులు టూరిజం అభివృద్ధి భవిష్యత్తు కార్యచరణ సంబంధించిన వివరాలను సుదీర్ఘంగా వివరించారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలు పర్యాటక శోభ ఉట్టిపడేలా తుదిమెరుగులు,తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ ఎల్లయ్య, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు,ఈ డి యం సందీప్, గైడ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



ఉక్కు మహిళ ఇందిరాగాంధీ.. దేశ చరిత్రలో చెరగని ముద్ర

మొదటిపేజీ తరువాయి

తల్లి కమలా నెహ్రూ. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబంలో జన్మించిన ఇందిరాగాంధీ చిన్ననాటి నుంచే జాతీయోద్యమ వాతావరణంలో పెరిగారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాలు, నాయకుల త్యాగాలు ఆమెపై ఎంతో ప్రభావం చూపాయి. చిన్నతనంలోనే దేశభక్తి, నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు.

ప్రధానిగా బాధ్యతలు.. దేశానికి చేసిన సేవలు

1966 జనవరి 24న భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరాగాంధీ, 1977 వరకు తొలి విడతలో, 1980 నుంచి 1984 వరకు రెండో విడతలో ప్రధానిగా దేశానికి సేవలందించారు. ఆమె పాలనలో అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు.లి హరిత విప్లవం: వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడినిచ్చే విత్తనాల వినియోగం ద్వారా ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడానికి ప్రోత్సాహం అందించారు.

లి బ్యాంకుల జాతీయీకరణ: 1969లో 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసి సామాన్యులకు, రైతులకు, పేదలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు.

లి 1971 యుద్ధ విజయం: పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం విజయం సాధించడంతో బంగ్లాదేశ్ ఆవిర్భావానికి మార్గం సుగమమైంది.

లి అంతరిక్ష, అణు రంగాలు: దేశ శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. 1974లో భారత్ తొలి అణు పరీక్ష



నిర్వహించడం దేశ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచింది.

లి పేదరిక నిర్మూలన: పేదరిక నిర్మూలన లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 'గరీబీ హటావో' నినాదంతో ప్రజల్లోకి వెళ్లారు.

లి దేశ రక్షణ: భారతదేశ సైనిక సామర్థ్యాన్ని, అంతర్జాతీయ స్థాయిలో దేశ గౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు.

విమర్శలు.. చరిత్రలో వివాదాస్పద ఘట్టం

ఇందిరాగాంధీ పాలనలో ఎన్నో విజయాలు ఉన్నప్పటికీ, 1975లో దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించడం ఆమె రాజకీయ జీవితంలో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ సమయంలో పౌర హక్కులపై ఆంక్షలు, పత్రికలపై సెన్సార్‌షిప్, ప్రతిపక్ష నాయకుల అరెస్టులు చోటుచేసుకున్నాయి. ఈ నిర్ణయం భారత ప్రజాస్వామ్య చరిత్రలో వివాదాస్పద అధ్యాయంగా మిగిలిపోయింది.

ముగింపు.. దేశ చరిత్రలో చిరస్మరణీయం

1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఆమె మరణం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ధైర్యం, నాయకత్వ పటిమ, రాజకీయ దూరదృష్టితో భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆమె తీసుకున్న నిర్ణయాలు, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న విమర్శలు నేటికీ దేశ రాజకీయ చరిత్రలో చర్చనీయాంశాలుగా ఉన్నాయి.నవంబర్ 19న ఆమె జయంతి సందర్భంగా దేశ ప్రజలు ఇందిరాగాంధీ సేవలను స్మరించుకుంటున్నారు. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా ఆమె అందించిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. రోటి కప్పుడా ఔర్ మఖాన్ నినాదంతో ముందు సాగిన భారతదేశ ముద్దుబిడ్డ దివంగత భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ.

భూభారతి రీ సర్వేపై రైతులకు అవగాహన గ్రామసభ

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని భూభారతి రీ సర్వేకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ గ్రామసభకు అందోల్ ఆర్డీవో, రమేష్ బాబు శ్రీమతి లక్ష్మీ సుజాత ఇన్స్పెక్టర్ ఆఫ్ ఎమ్మార్వో జగదీష్ రామచందర్ .జిల్లా సర్వే శాఖ (ణxూూ) అందోల్ డివిజన్ డిపిఓ పాండుఅధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూభారతి రీ సర్వే విధానం, భూ వివరాల పరిశీలన తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.గ్రామసభలో పలువురు రైతులు పాల్గొన్నారు.

"చలో సిద్దిపేట్' సీఎం బహిరంగ సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ , పట్టణ పార్టీ అధ్యక్షులు మందు గు ల. గంగాధర్ , కౌన్సిలర్లు మన్సూర్ అలీ , తడుపునూరి శివరామకృష్ణ, దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్, రాజశేఖర్ , సంపత్ , రాణి బాలరాజు , నవీన్, మహమ్మద్ గౌస్ ఖురేషి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు అశోక్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి , కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ తాహెర్ , జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ షఫీ , ముజంమిల్ , గూడూరు ఆంజనేయులు గౌడ్ , కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ,ఎస్ సి సెల్ ఎస్టీ సెల్ నాయకులు కార్యకర్తలు భారీసంఖ్యలో తరలి వెళ్లారు.

విద్యార్థుల హాజరు వంద శాతం ఉండాలి

- మండల విద్యాధికారి బాల్ రాజు

కౌడిపల్లి నవంబర్ 19ప్రజా జ్యోతి:

కౌడిపల్లి మండలంలోని లింగంపల్లి, గ్రామపంచాయతీ పరిధిలోని తండా లో గల ప్రాథమిక పాఠశాలలను గురువారం రోజు మండల విద్యాధికారి బాల్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో ఎఫ్ ఎల్ ఎన్ రికార్డ్స్ ను మెయింటైన్ చేయాలని, పిల్లల ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ ను రోజు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. పిల్లలు ఎవ్వరు కూడా గైర్హాజరు కాకుండా వంద శాతం హాజరయ్యేటట్లు చూడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, కల్పన, ప్రకాష్ లు ఉన్నారు.



ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

- కలెక్టర్ ప్రతిమ సింగ్

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్, నర్సాపూర్ మండలం నందు కాంట్రాక్ట్ సి ఆర్ టి మరియు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి దరఖాస్తులుఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్, నర్సాపూర్ నందు 2026 2027 సంవత్సరానికి (01) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ పోస్ట్లు (ఎస్ జి టి సోషియల్) కాంట్రాక్ట్ సర్విస్ పద్ధతి ద్వారా డిఈడి. మరియు టి. ఈ. టి పేపర్ - 1 మరియు (01) అకడమిక్ ఇన్స్ట్రక్టర్ (ఎస్. ఎ. ఇంగ్లీష్) కోసం బి.ఈ డి మరియు పేపర్ ×× ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ధరఖాస్తుదారులు 18 నుండి 44 సం.ల మధ్య వయస్సు కలిగి పైన తెలిపిన సబ్జెక్ట్ లలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సి ఆర్ టి) గా ఎంపికైనవారికి నెలకు రూ. 21,255 /- కాంట్రాక్ట్ సర్విస్ ద్వారా మరియు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ గా ఎంపికైనవారికి నెలకు రూ. 12,000 /- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించనున్నట్లు తెలిపారు. వీరిని డెమో కండక్ట్ చేసి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుంది. కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ ధరఖాస్తును అవసరమైన అన్నీ పత్రాలతో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయం, కలెక్టర్ కాంప్లెక్స్, రెండవ అంతస్తు రూమ్ నెంబర్ ఎస్ 17 మెదక్ నందు 25-11-2026 వ తేది సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషితో క్రీడాకారులకు శుభవార్త

- మెదక్ అభివృద్ధిలో మరో ముందడుగు వేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

- ఎం ఎల్ ఏ రోహిత్ చొరవతో మెదక్ పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ సౌకర్యాల కోసం

రూ.7.91 లక్షల నిధుల మంజూరు

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ నియోజకవర్గంలో క్రీడారంగ అభివృద్ధికి మరో ముందడుగు పడింది.మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషి, చొరవతో మెదక్ పట్టణంలోని పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో 8 టేబుల్ టెన్నిస్ యూనిట్ల కొనుగోలు కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.7,91,000 (ఏడు లక్షల తొంభై ఒక వెయ్యి రూపాయలు) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ యువజనాభ్యుదయ, పర్యాటక, సాంస్కృతిక (క్రీడల) శాఖ జీవో ఆర్టీ నంబర్ 345, తేదీ 19-11-2026 ద్వారా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది.

యువత భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్న మైనంపల్లి రోహిత్...

మెదక్ నియోజకవర్గంలోని యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేస్తున్న కృషిలో భాగంగా ఈ నిధుల మంజూరును పేర్కొంటున్నారు.ఈ నిధులతో పీఎన్ఆర్ ఇండోర్ స్టేడియంలో 8 టేబుల్ టెన్నిస్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన పరికరాలను కొనుగోలు చేయనున్నారు.దీంతో మెదక్ ప్రాంతంలోని యువ క్రీడాకారులకు మరింత మెరుగైన శిక్షణ అవకాశాలు లభించే అవకాశం ఉంది.

మెదక్ అభివృద్ధే లక్ష్యం -- యువత అభ్యున్నతే ధ్యేయంగా

మైనంపల్లి రోహిత్...

మెదక్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు యువతకు క్రీడారంగంలో



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

YAT&C (Sports) Department – Administrative sanction for an amount of Rs. 7,91,000/- (Rupees Seven Lakhs Ninety-One Thousand only) for procurement of 8 Table Tennis Units for PNR Indoor Stadium, Medak Town, Medak District – Sanction Accorded - Orders - Issued.

YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (SPORTS) DEPARTMENT

G.O.Rt.No.345 Dated:19.11.2026

Read:

From Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad, Lrs.No.SATG/Stores/2223/2026, dt:18.08.2026 and dt:17.10.2026.

@@@

ORDER:

In the reference read above, the Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad has requested the Government to accord administrative sanction for an amount of Rs. 7,91,000/- (Rupees Seven Lakhs Ninety-One Thousand only) towards procurement of 08 Table Tennis Units along with the required bats and balls, under the Head of Account 2204-00-104-25-04-310-312.

2. Government after careful examination of the request, hereby accord administrative sanction for an amount Rs. 7,91,000/- (Rupees Seven Lakhs Ninety-One Thousand Only) under the Head of Account 2204-00-104-25-04-310-312 to the Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad for procurement of 8 Table Tennis Units for PNR Indoor Stadium, Medak Town, Medak District during the current Financial Year 2026-27.

3. The Vice Chairman & Managing Director, Sports Authority of Telangana, Hyderabad shall take further necessary action accordingly for procurement subject to compliance with other procedures and rules in vogue.

4. This order issues with the concurrence of the Finance (EBS.I) Department, vide their U.O.No.4342646/537/EBS.I/A2/2026, Dated:12.11.2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

A. VANI PRASAD
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Vice Chairman & Managing Director,
Sports Authority of Telangana, Hyderabad.

Copy to:
The P.S. to Hon'ble Minister for Sports & Youth Services.
The P.S. to Special Chief Secretary to Government,
YAT&C (Sports) Department.
The Finance (EBS.I) Department.
SF/SCs.

//FORWARDED BY :: ORDER//

SECTION OFFICER

అవకాశాలు కల్పించేందుకు మైనంపల్లి రోహిత్ చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు.క్రీడా మౌలిక సదుపాయాల



అభివృద్ధి ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువత తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకునేందుకు అవకాశం కలుగుతుంది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థను ఆదేశించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమ పథకం (IKJBP) పై సమావేశం

- పాల్గొన్న డి ఎల్ పి ఓ సురేష్ బాబు,

ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రామారావు





కొడిపల్లి నవంబర్ 19 ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలోని కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజు ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" (xఖజీద్రీ) పైన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎల్ పి ఓ సురేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ. అంతేకాకుండా ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 లక్షల రూపాయల చొప్పున జీవిత భీమ అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒకరు జిల్లా అధికారి సమన్వయ అధికారిగా ఉంటారని, మండలంలో శిబిరాల రూపంలో ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క శిబిరానికి పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ప్రతి శిబిరానికి ఒక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ ఉంటారని తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలను మొదటగా తీసుకొని దరఖాస్తులను పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సురేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాస్,ఎం పి ఓ రామారావు, ఏపీవో పుణ్య దాస్ ,మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆపరేటర్లు వెంకటేష్, కిరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

లింగసన్‌పల్లి తండాలో 'మాస్ గ్రౌండింగ్ ఆఫ్ మ్యాజిక్ సోక్‌పిట్స్' కార్యక్రమం

-అదనపు కలెక్టర్ నగేష్





నవంబర్18 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

గ్రామాలలో పారిశుధ్య మెరుగుదల మరియు మురుగునీటి నివారణే లక్ష్యంగా నిర్వహిస్తున్న 'మాస్ గ్రౌండింగ్ ఆఫ్ మ్యాజిక్ సోక్‌పిట్స్' అదనపు కలెక్టర్ కలెక్టర్ పాల్గొన్నారు. హవేలీ ఘన్‌పూర్ మండలం, లింగసన్‌పల్లి తండా గ్రామ పంచాయతీలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నగేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు (మ్యాజిక్ సోక్‌పిట్స్) నిర్మించుకోవడం వల్ల గ్రామాలలో మురుగునీరు నిల్వ ఉండదని, తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. భూగర్భ జలాల పెంపునకు కూడా ఇవి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ, గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులతో కలిసి సోక్‌పిట్ నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి.సి.ఇ.ఓ ఎల్లయ్య, డి.ఆర్.డి.ఓ పిడి శ్రీనివాసరావు ,డి.పి.ఓ యాదయ్య, ఎం.పి.డి.ఓ , సర్పంచ్ కే శాంత బాబు పంచాయతీ కార్యదర్శి, ఇతర మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెక్ డ్యామ్ మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే

... ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి కి గ్రామ రైతాంగం తరపునధన్యవాదాలు తెలిపినసర్పంచ్... ఆంజనేయులు

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోనితుక్కాపూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డినీ సభా వేదికపై తుక్కాపూర్ గ్రామ రైతాంగం తరపున తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ దొడ్లఆంజనేయులు మంజీరా నదిపై చెక్ డ్యామ్ కావాలని ఎంఎల్ఏ వాకిటి సునీత లక్ష్మారెడ్డిని కోరగా తక్షణమే స్పందించి ఈ రోజు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాయడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డికి తుక్కాపూర్ గ్రామ రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



మెదక్ జిల్లాలో నేతన్నకు అందని చేనేత పెన్షన్

- మెదక్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా వ్యాప్తంగా 6 చేనేత సహకార సంఘాలకు ఇటీవల దాదాపు నాలుగు నెల క్రితం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పెన్షన్ల ద్వారా పలు రకాల పెన్షన్లతో పాటు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చేనేత కార్మిక పెన్షన్ ఇవ్వడం జరుగుతుందనీ అధికారిక ప్రకటన జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే... ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో మొట్టమొదటిసారిగా మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా చేయూత పెన్షన్ అందజేయడం జరిగింది. మెదక్ జిల్లాలో 50 సంవత్సరాలు దాటిన ఏ ఒక్క చేనేత కార్మికునికి చేయూత పెన్షన్ అందకపోవడం బాధాకరమైన విషయం అని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం జాయింట్ సెక్రెటరీ ఎర్రగంటి కిష్టయ్య మెదక్ జిల్లా పద్మశాలి సంఘం వికలాంగుల కన్వీనర్ చిప్ప కృష్ణ మరియు మండల అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్ అంబదాస్ ఉడత శ్రీమన్నారాయణ ప్రభాకర్ పట్టణ కార్యవర్గ సభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని పద్మశాలి చేనేతకార్మికులకు పింఛన్ ఇవ్వాలని కోరారు.



“వీకెండ్స్”కు అని వస్తే...

- అనంకారా మృగవాణి రిసార్ట్‌లో బంగారు ఆభరణాల చోరీ

-- రిసార్ట్ యాజమాన్యం నిర్లక్ష్యంపై ఫిర్యాదు

- నర్సాపూర్ ఎస్ ఐ రంజిత్ కుమార్ రెడ్డి



నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంకారా మృగవాణి రిసార్ట్‌లో బస చేసిన సమయంలో బంగారు ఆభరణాలు, నగదు చోరీకి గురైన ఘటనపై నర్సాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాద్‌కు చెందిన వడపల్లి రామకృష్ణ (37), తన కుటుంబ సభ్యులతో కలిసి 14.11.2026న అనంకారా మృగవాణి రిసార్ట్‌కు వెళ్లి బస చేశారు. ఈ క్రమంలో తమ హ్యాండ్ బ్యాగులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు, నగదు కనిపించకుండా పోవడంతో పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీకి గురైన సొత్తు విలువ సుమారురూ.1,66,000/-గా ఫిర్యాదులో పేర్కొన్నారు.అదేవిధంగా, రిసార్ట్ యాజమాన్యం అతిథుల భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం, సరైన పర్యవేక్షణ మరియు భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని, రిసార్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం ఉందని ఫిర్యాదుదారుడు ఆరోపించారు. అతిథుల విలువైన వస్తువులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రిసార్ట్ యాజమాన్యంపై ఉందని పేర్కొంటూ, ఈ విషయంపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు 18.11.2026న అందిన ఫిర్యాదు ఆధారంగా నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్358/2026 సెక్షన్.305 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనకు సంబంధించి చోరీ జరిగిన పరిస్థితులు, రిసార్ట్ భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ ఫుటేజ్ తదితర అంశాలను పరిశీలించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ ఎస్ ఐ తెలిపారు.

శంకరంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు.

నారాయణఖేడ్ నియోజకవర్గం

శంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు.అనంతరం అరెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే గారు వారితో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. విద్యార్థుల చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఉత్తలూరు గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, సంఘటితంగా ముందుకు సాగేందుకు ఇలాంటి భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ..

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల మెరుగుదలతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి



గ్రామాల్లో అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

కల్వేర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రత్యేక బస్సుల్లో సిద్దిపేటకు పయనం

కల్వేర్, నవంబర్ 19, ప్రజాజ్యోతి:



సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కల్వేర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.మండలంలోని కల్వేర్, మార్గి, బీబీపేట్, మసాన్‌పల్లి, కృష్ణాపూర్, మహాదేవ్‌పల్లి, ఫతేపూర్, మీర్ఖాన్‌పేట్, రాపర్తి తదితర గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభకు బయలుదేరాయి. పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుల్లో కార్యకర్తలు ఉత్సాహంగా ప్రయాణం సాగించారు.ముఖ్యమంత్రి సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలనే లక్ష్యంతో



గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేసుకున్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో కాంగ్రెస్ శ్రేణుల తరలింపు ఉత్సాహభరితంగా కొనసాగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. జి దేవదాస్.బి. సాయిలు .. సర్పంచ్ కోడి గంగారం ఉపసర్పంచ్ పి మహేష్ మహాదేవపల్లి పోచయ్య మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఐఆర్-2026 గడువు పొడిగింపు

నవంబర్ 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ

- రివైజ్డ్ షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్

నవంబర్ 19 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్--2026) కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు లిజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువును నవంబర్ 18 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించినట్లువెల్లడించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణలు, చిరునామా మార్పు వంటి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు.

సవరించిన షెడ్యూల్

క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: నవంబర్ 18 -- నవంబర్ 30 నోటీసుల దశ, విచారణలు, క్లెయిమ్స్ - అభ్యంతరాల పరిష్కారం: 17 ఆగస్టు -- డిసెంబర్ 15 తుది ఓటరు జాబితా ప్రచురణ: డిసెంబర్ 22జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈ ఆర్ ఓలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏ ఈ ఆర్ ఓలు), సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓలు) సవరించిన షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్ఐఆర్-2026 కార్యక్రమ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



మహదేవ్‌పల్లిలో భూభారతి

భూ రీసర్వేపై గ్రామసభ

– భూ సమస్యల పరిష్కారానికి రీసర్వే మంచి అవకాశం

– సబ్ కలెక్టర్ ఉమా హారతి

కల్హేర్, నవంబర్ 19, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలోని మహదేవ్‌పల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమంలో భాగంగా భూ రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతులు తమ భూముల సరిహద్దులకు సంబంధించి ఉన్న సమస్యలను స్వయంగా ముందుకు వచ్చి అధికారుల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ సూచించారు. భూ సరిహద్దు వివాదాలు, ఇతర భూ సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించుకునేందుకు ఈ గ్రామసభ మంచి అవకాశమని తెలిపారు. రైతులు తమ సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని కోరారు. తహసీల్దార్ కె. శివ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ రీసర్వే ద్వారా భూముల సరిహద్దు వివాదాలు, దారుల సమస్యలు, భూ రికార్డుల్లో ఉన్న తప్పులు తదితర సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ



అధికారి వెంకటేశ్ రైతులకు భూ రీసర్వేపై అవగాహన కల్పించారు. భూముల సర్వే, హద్దుల నిర్ధారణ, భూ రికార్డుల్లో తప్పుల సవరణ తదితర అంశాలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ రీసర్వే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. మహదేవ్ పల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి పోచయ్య. వార్డు సభ్యులు పంచాయతీ సెక్రటరీ.ఈ గ్రామసభలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం..

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొందాం!

- నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించిన పుల్కల్ తహసీల్దార్ వంశీకృష్ణ

అందోల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):

వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవక నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటి పొదుపును బాధ్యతగా తీసుకోవాలని పుల్కల్ తహసీల్దార్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. నీటిని వృథా చేయకుండా ప్రతి నీటి బొట్టును సంరక్షించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గురువారం పుల్కల్ మండల కేంద్రంలో లిటిల్ స్టార్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో కలిసి నీటి సంరక్షణపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ‘సేవ్ వాటర్’ నినాదాలతో విద్యార్థులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టి ప్రజలకు నీటి పొదుపు ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్తులో నీటి కొరతను నివారించాలంటే ఇప్పటి నుంచే నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలి

- గ్రామాలు, వార్డుల వారీగా ప్రత్యేక నమోదు శిబిరాల ఏర్పాటు

- ఈ నెల 20 నుంచి వివరాల నమోదు ప్రారంభం - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :--

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన కుటుంబాల వివరాలను నూతన విధివిధానాల ప్రకారం ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.గురువారం కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులతో నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలు, నమోదు ప్రక్రియపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ నెల 20వ తేదీ నుంచి శిబిరాల ద్వారా బీమా వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. శిబిరాల నిర్వహణ, నమోదు ప్రక్రియపై ప్రజలకు ముందస్తు సమాచారం అందేలా టామ్‌టామ్‌తో పాటు ఇతర సమాచార మాధ్యమాల ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు.పథకం నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నందున అధికారులు, ఆపరేటర్లు పూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యుల వివరాలు, నామినీల



వివరాలు, వయస్సు, కుటుంబ సభ్యులతో ఉన్న బంధుత్వ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. నమోదు ప్రక్రియ చేపట్టే ఆపరేటర్లకు ముందస్తు అవగాహన కల్పించాలని, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు శిబిరాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డు కలిగిన అర్హుల వివరాలను మాత్రమే నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఆహార భద్రత కార్డు నంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం బీమా చేయించుకున్న వ్యక్తి మొబైల్ ఫోన్‌కు సమాచారం అందుతుందని కలెక్టర్ తెలిపారు. నామినీ వివరాలు నమోదు చేయాల్సి ఉన్నందున బీమా చేయించుకునే వ్యక్తి స్వయంగా నమోదు శిబిరానికి హాజరై అవసరమైన వివరాలను



అందించాల్సి ఉంటుందని తెలిపారు. అయితే నామినీలు శిబిరానికి హాజరుకావాల్సిన అవసరం లేదని తెలిపారు.నమోదు చేసిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, ఆన్‌లైన్‌లో పొందుపరిచిన వివరాలకు అనుగుణంగా రికార్డులను నిర్వహించి భద్రపరచాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డీపీఓ మల్లారెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, సిపిఓ గీత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఈడీఎం ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ రద్దు చేయాలి

- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా

డిసెంబర్ 1 - 3 వరకు చలో ఢిల్లీ జయప్రదం చేయండి

- సిఐటియు క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్

జహీరాబాద్, నవంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో డిసెంబర్ 1నుండి 3వరకు చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి సిఐటియు జహీరాబాద్ పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ రోజు శ్రామిక్ భవన్లో సీఐటీయూ ఆధ్వర్యంలో చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం అంటే కార్మికులను బానిసలుగా మార్చడం, దీంతో పాటు కార్మికులను యాజమాన్యాలకు తాకట్టు పెట్టడమే అవుతుందని కోట్లాదిమంది కార్మికుల ఉపయోగపడే కార్మిక చట్టాలను కేవలం కొంతమంది పెట్టుబడి దారులు పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా ఈ లేబర్ కోడ్స్ తేవడం సరైనది కాదని, తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించాలని, ఛలో డిల్లీ జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా ఉ మహీంద్రా, రాకుల్ సిఐటియు యూనియన్ ల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ నరేష్ సంగమేశ్వర్ సీఐఈ, ఆల్ఫా యూనియన్ నాయకులు ఎండి పాషా, వహబుద్దీన్,



వివిధ యూనియన్ల నాయకులు వీరయ్య గౌడ్, శ్రీకాంత్, ప్రతాపరెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సిద్దిపేట సభకు జహీరాబాద్ నుంచి జనప్రవాహం

- ఇందిరమ్మ స్ఫూర్తితో..

రేవంతన్న సభకు వేలాదిగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు



జహీరాబాద్, నవంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)

మాజీ ప్రధాని, భారతదేశ ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు జహీరాబాద్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, అభిమాను లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. రాష్ట్ర నాయకులు డా.సిద్ధం ఉజ్వల్ రెడ్డి, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది కాంగ్రెస్ అభిమాను లు, కార్యకర్తలు ఉత్సాహంగా సిద్దిపేట సభకు బయలు దేరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడు తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు, ప్రజా పాలనను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా జహీరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు తమ ఐక్యతను, అభిమానాన్ని చాటు కుంటున్నాయి. ఇందిరమ్మ గాంధీ ఆశయాలు, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ పాలనకు మద్దతుగా సిద్దిపేట సభలో జహీరాబాద్ కాంగ్రెస్ గళం గట్టిగా వినిపించ నుంది. జహీరాబాద్ గడ్డ నుంచి సిద్దిపేట సభ వరకు కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి.. కార్యకర్తల ఉత్సాహం ఉప్పొంగాలి. రేవంతన్న నాయకత్వానికి మద్దతుగా జన సందోహం కదలాలి. ఈ కార్యక్రమంలో 36వ వార్డు ఇన్‌చార్జ్ నర్సింహా యాదవ్ బాధ్యతలు నిర్వహిస్తుండ గా, 24వ వార్డు ఇన్‌చార్జ్ ఇస్మాయిల్, 35వ వార్డు



ఇన్‌చార్జ్ జావీద్, 37వ వార్డు ఇన్‌చార్జ్ మాధవ్ రెడ్డి, 25వ వార్డు ఇన్‌చార్జ్ ముస్తఫా, 8వ వార్డు ఇన్‌చార్జ్ బీమయ్యతో పాటు ఉస్మాన్, అల్లీ, నాగేష్, నరేష్, లక్ష్మణ్ తదితరులు సభకు బయలు దేరారు.

ఇందిరా గాంధీ ఆశయాలే కాంగ్రెస్‌కు స్ఫూర్తి

- కోహీర్ చౌరస్తా వద్ద ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

- నివాళులర్పించి కేక్ కట్ చేసిన గిరిధర్‌రెడ్డి, ఉజ్వల్‌రెడ్డి

- జయంతి వేడుకల అనంతరం గిరిధర్‌రెడ్డి, ఉజ్వల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సభకు సిద్దిపేటకు తరలిన జహీరాబాద్ కాంగ్రెస్ శ్రేణులు



జహీరాబాద్, నవంబరు 19(ప్రజా జ్యోతి న్యూస్)

దేశ అభ్యున్నతికి, ప్రజా సంక్షేమానికి భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి అన్నారు. గురువారం కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద ఎస్ఎస్ హోటల్ సమీపంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు, ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, ప్రజా సంక్షేమ లక్ష్యాలే కాంగ్రెస్ పార్టీకి నిరంతర స్ఫూర్తి అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని



ప్రజా ప్రభుత్వం కుటుంబ పెద్దలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి,డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజక వర్గంలోని వివిధ మండలాలు, పట్టణాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిద్దిపేటలో నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు యూనుస్, అశోక్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బి. శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గం లోని వివిధ మండలాలు, పట్టణాల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, నరేష్ గౌడ్, ముజఫర్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు హన్మంతరావు పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అల్లోల్ మైనార్టీల బాలుల రెసిడెన్షియల్ హాస్టల్లో అవగాహన సదస్సు

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, జూనియర్ సివిల్ జడ్జి ఎండి.అబ్దుల్ కలీల్

జహీరాబాద్, నవంబర్ 19(ప్రజా జ్యోతి న్యూస్)

మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి మైనార్టీ బాలురు హాస్టల్ విద్యార్థు లకు అవగాహన సదస్సును జూనియర్ సివిల్ జడ్జి? ఎండి.అబ్దుల్ కలీల్ నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువు కోవాలని, పెద్దలను తోటి వారిని గౌరవించాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. విద్యార్థిను లకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉపాధ్యా యులు మనకు దిశా నిర్దేశకులని, వారిని గౌరవించడం మన విధి అని తెలియజేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం విద్యార్థులకు తెలియ జేసారు. కార్యక్రమంలో న్యాయ వాదులు గోపాల్, ఇస్మాయిలప్ప, సందీప్ కుమార్, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఫయీమ్, ప్రధానోపాధ్యాయులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



మరవెల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం

భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిన భర్త..

కేసు నమోదు చేసిన వట్‌పల్లి పోలీసులు

వట్‌పల్లి, నవంబర్ 19 ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మరవెల్లి గ్రామానికి చెందిన ఒగ్గు సంగమేశ్వర్ (41) అనే వ్యక్తి అదృశ్యమైనట్లు వట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన ఉదయం భార్య ఒగ్గు నాగమణి కూలి పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చేసరికి భర్త ఇంట్లో కనిపించలేదు.అంతకుముందు నవంబర్ 11న సంగమేశ్వర్ జోగిపేటకు వెళ్లి తన వద్ద ఉన్న 10 తులాల వెండి కడియంలో 5 తులాల వెండిని విక్రయించి, మిగిలిన 5 తులాలతో కడియం చేయించుకుని ఇంటికి వచ్చినట్లు తెలిసింది. అదే రోజు సాయంత్రం మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకుని ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు భార్య తన ఫిర్యాదులో తెలిపింది.భర్త ఫోన్ నంబర్‌కు పలుమార్లు ఫోన్ చేయగా తొలుత నాట్ ఇన్ కవరేజ్ ఏరియా అని, ఆ తర్వాత స్విచ్ ఆఫ్ అని వచ్చినట్లు పేర్కొంది. బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది.

తప్పిపోయిన వ్యక్తి వివరాలు:

- పేరు: ఒగ్గు సంగమేశ్వర్- తండ్రి పేరు: పాపయ్య- వయస్సు: 41 సంవత్సరాలు- గ్రామం: మరవెల్లి, వట్‌పల్లి మండలం- ఎత్తు: సుమారు 5.6 అడుగులు- ముఖం: గుండ్రంగా ఉంటుంది- రంగు: తెలుపు- చివరిగా ధరించిన దుస్తులు: ఆరెంజ్ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్- తలకు రుమాలు కట్టుకుని ఉంటాడు.గతంలోనూ ఇంటి నుంచి వెళ్లి తిరిగి వచ్చిన సందర్భాలు ఉండటంతో ఈసారి కూడా వస్తాడని కుటుంబ సభ్యులు కొన్ని రోజులు ఎదురుచూసినట్లు తెలిపారు. అయినప్పటికీ తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై వట్‌పల్లి ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి కేసు నంబర్ 97/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి:

తప్పిపోయిన ఒగ్గు సంగమేశ్వర్ ఆచూకీ తెలిసిన వారు కింది నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.- వట్‌పల్లి ఎస్ఐ: 8712656755- జోగిపేట సీఐ: 8712656723ప్రజలకు



విజ్ఞప్తి ఒక చిన్న సమాచారం కూడా ఓ కుటుంబానికి పెద్ద భరోసా కావచ్చు. తప్పిపోయిన వ్యక్తి ఆచూకీ గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరుతున్నారు.

జోగిపేటలో నేడు కార్తీక దీపోత్సవం

సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,

ఆధ్యాత్మిక ప్రవచనం, దీపారాధనకు ఏర్పాట్లు

అందోల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జోగిపేటలో నేడు (శుక్రవారం) కార్తీక దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక వేడుకకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీక మాస దీపారాధన విశిష్టతను చాటుతూ భక్తిభావాన్ని పెంపొందించే లక్ష్యంతో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచనం, సామూహిక దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా శ్రీ సద్గురు డాక్టర్ బసవలింగ అవధూత స్వామి హాజరై భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం అందించనున్నారు. ఉదయం 5:30 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలు ప్రారంభమై, 5:45 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6:15 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, 6:30 గంటలకు స్వామివారి దివ్య ప్రవచనం, 8 గంటలకు సామూహిక దీపారాధన నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ ఉంటుంది.కార్తీక మాస పవిత్రతను చాటే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జోగిపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ధార్మిక సేవా సమితి నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై కార్తీక దీపోత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

